# ఆ ఇల్లు

-అన్నపూర్ణ

తెల్లవారు ఝామున అయిదు గంటలకు మార్నింగ్ వాక్‌కు బయలుదేరాను రోజులాగానే!

ఆ ఇంటి దగ్గరకి వచ్చేసరికి అయిదు పదిహేను నిమిషాలు అయింది. ఆ ఇంటి నుంచి కలకలం వినబడింది కొత్తగా.

నా నడక వేగం తగ్గింది నాకు తెలియకుండానే.

"ఒరేయ్ బాబూ... నా మాట వినరా. ఇప్పుడున్న ఉద్యోగం వదిలి పరాయి దేశంలో కష్టాలు కొని తెచ్చుకోవద్దు. మా కళ్ళెదుట కనబడుతుంటే చాలురా మాకు..." అంటున్న దీనమైన గొంతులో ఆవేదన నన్ను ఆగేలా చేసింది.

"మీరు అనుకున్నంత కష్టం ఏమీ ఉండదు నాన్నా. మీరెంతో కష్టపడి నన్ను చదివించారు. నాకు వచ్చిన ఉద్యోగం నా అర్హతకు సరిపోయేది కాదు. ఈ చాలీచాలని జీతం, ఈ శిథిలావస్థలో ఉన్న షెడ్, ఇద్దరు అక్కల పెళ్ళిళ్ళు ఎంత కష్టమో మీకూ తెలుసు. నన్ను అడ్డుకోకండి. మీకు దూరంగా ఉండటం నిజమే కానీ... నా సంపాదన గురించి ఆలోచించండి. మీరు రిటైర్ అయ్యారు. మీ పెన్షన్‌తో ఇక గడవటం చాలా కష్టం. అవకాశం వచ్చింది. వదులుకుంటే మరోసారి రాదు..." అంటున్న ఆ యువకుడి దృఢ నిశ్చయం.

చివరికి అతను ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు?

నేనిక ఆగలేదు, బయలుదేరాను.

ఆ ఇల్లు నేను ప్రతిరోజూ వెళ్ళే దారిలోనే ఉంది.

అది రేకులు కప్పిన షెడ్ అయినా చుట్టూ ఉన్న స్థలం పెద్దదే!

సుమారు అయిదు వందల గజాలు ఉండవచ్చు.

ఆ తండ్రీ కొడుకుల మాటలను బట్టి, ఆ కుటుంబంలో భార్యాభర్తలు ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్ళు. 'అక్కలు' అంటున్నాడు కాబట్టి, ఇతను ముగ్గురిలోనూ చిన్న. ఆ ఇంట్లో వారెవరినీ నేను చూసే అవకాశం లేదు. ఉదయం బయటికి రారు.

ఒకరోజు ఇంటికి తిరిగి వస్తున్న నాకు, ఆ ఇంటి ముందున్న కొన్ని కనకాంబరం మొక్కలకు పూసిన పూలు కనిపించాయి. ఆ ఇంటి ప్రహరీ చుట్టూ పిచ్చి మొక్కలు శుభ్రం చేస్తూ కుటుంబ సభ్యులూ కనిపించారు. ఆగిపోయి చూడటం సభ్యత కాదు కనుక సరిగా వారివైపు చూడలేదు. మరో నెల రోజులకు ఆ ఇంటి చుట్టూ పచ్చని మొక్కలు కనిపించాయి. మనసుకి ఆహ్లాదంగా అనిపించింది. ఆ ఇంటి వారు కాస్తంత బయటకు వచ్చి ప్రపంచంలో పడ్డారనిపించింది.

మరికొద్ది కాలానికి, ఆ ఇంటి నుంచి ఒక యువకుడు పెద్ద సూట్‌కేస్‌లతో టాక్సీలో బయలుదేరడమూ కనిపించింది.

అంటే అతను అమెరికా వెడుతున్నాడన్నమాట. కుటుంబ సభ్యులంతా కన్నీటితో వీడ్కోలు చెబుతున్నారు. ఆరోగ్యం జాగ్రత్త అనీ, మా కోసం బెంగ పెట్టుకోవద్దనీ భారమైన మనసుతో అంటున్నారు.

మొత్తంమీద అతను అనుకున్నట్టే చేస్తున్నాడు. కొద్ది కాలం స్థిరపడేవరకూ అతను కష్టపడాలి. ఆ తర్వాత మంచి ఉద్యోగం వస్తే ఈ రేకుల షెడ్ స్థానంలో నాలుగు గదుల డాబా వేయొచ్చు! అనుకున్నాను.

ఉదయం వేళ నేను వెళ్ళే టైమ్‌కి ఆ ఇంటి యజమాని ఇంటి చుట్టూ పచార్లు చేస్తూండటం చూశాను.

పాపం! కొడుకు వెళ్ళినప్పట్నించీ నిద్రపట్టక ఇలా చేస్తున్నాడో, లేదా రిటైర్ అయ్యాక సమయం దొరికి ఆరోగ్య సూత్రాలు పాటిస్తున్నాడో... స్వగతంలా అనుకున్నాను.

ఆ తర్వాత మిగిలిన వారెవరూ మళ్ళీ కనిపించలేదు.

అసలా ఇల్లంటూ ఎంత ఉందని? ఒకే ఒక్క రూమ్. మహా అయితే వంటకి పార్టిషన్. మండు టెండల్లో ఆ రేకుల గదిలో మగ్గిపోతారా? పైన చల్లదనానికి పల్లెటూళ్ళో అయితే కొబ్బరి ఆకులో, ఈత ఆకులో కప్పుతారు. ఈ నగరాల్లో అలాటి చెట్లు బతికే అవకాశం ఏది? పాపం వీళ్ళ కష్టాలు తీరి సుఖపడే రోజు ఎప్పుడు వస్తుందో కదా!

---

## మనసా

ప్రేమకు ఉప్పొంగే మనసా
బాధకు బందీవైన మనసా
కోరికలనే రెక్కలు అందుకుని
ఆశయాల గూటికి చేరుకో! -ఎ. సరిత

మరి కొద్ది కాలానికి ఆ ఇంటి ముందు సందడి కనిపించింది. అయితే అది పెళ్ళి, శుభకార్యం లాంటి సందడి కాదు. విషాద సంఘటన. ఆ ఇంటి ఇల్లాలు చనిపోయింది. యజమాని జీవచ్ఛవంలా శవం పక్కన కూర్చుని ఉన్నాడు. అమ్మాయిలిద్దరూ హృదయ విదారకంగా ఏడుస్తున్నారు.

అయ్యో! ఇదేం దారుణం? నా మనసు గాయపడింది. ఆ తర్వాత ఆ ఇంటి పరిసరాలు యథాప్రకారం ఎండి మోడువారిన మొక్కలతో కనిపించాయి.

పాపం వారంతా చాలా బాధల్లో వున్నారేమో! అనుకోని సంఘటన వల్లనా? ఆవిడ ఎందుకు మరణించింది? అనారోగ్యమా, కొడుకు మీద బెంగతోనా? ఏమో పాపం కొడుకు ఉన్నతి, కూతుళ్ళ పెళ్ళిళ్ళూ చూడకుండానే వెళ్ళిపోయింది. ఓసారి పెద్దాయనను పలకరిస్తే, అమ్మాయిల గురించి తెలుసుకుంటే? తెలుసుకుని ఏం చేయగల్ను? సానుభూతి చూపించడం తప్ప!

కొంతమందికి సానుభూతిని భరించే సహనం ఉండదు. జరిగిన సంఘటనను మర్చిపోయే ప్రయత్నంలో సానుభూతి ఇష్టపడరు. బంధుమిత్రులూ వచ్చినట్టు కనబడలేదు. అదే కారణం కావచ్చు. ఇక నాలాంటి పరాయి మనిషి సానుభూతిని ఎలా భరిస్తారు? నేనేమీ వారికి సహాయం చేయలేనా?

అమెరికాలో సంవత్సరం ఉండి వచ్చాక, చాలా కాలం తర్వాత వాకింగ్‌కి బయలుదేరాను.

కుతూహలంగా ఆ ఇంటిని చూశాను. ఇంట్లో కిరోసిన్ ల్యాంప్ వెలుతురు అయినా లేదు. యథాతథంగా అలాగే ఉంది. ఆ ఇంటాయనా కనిపించలేదు. ఏమయ్యాడు? మనుషుల సంచారం అయినా ఉన్నట్టు లేదు. అమ్మాయిల చదువయినా ఒక్క సంవత్సరానికే పూర్తికాదుగా. అసలేం చదువుతున్నారు? ఏదైనా పనికి వెడతారా?

ఇలా దిక్కూ, దివాణం లేని ఇళ్ళలో అసాంఘిక చర్యలకు పాల్పడేవారు ఉంటుంటారని, కొత్తగా వచ్చిన వారి జాడను గమనిస్తూండమనీ, తగిన జాగ్రత్తలో ఉండాలనీ పేపర్‌లో న్యూస్ వస్తూంటుంది.

ఈ ఇంటిని నిస్సహాయులైన యజమాని నుంచి ఎవరో ఆక్రమించుకోలేదు కదా? తిరిగి వచ్చేప్పుడు ఓసారి వెళ్ళి చూడటం నయం. చూసీ చూడనట్టుంటే రాబోయే ప్రమాదానికి కారకులూ ప్రజలే అవుతారు.

అసలెవరూ ఈ విషయాన్ని పట్టించుకోరేమి? ఇంత మంది జనం రోజూ ఈ పరిసరాల్లో మసలుతూ ఉంటారు. వారెవరికీ ఆ ఇంటి గురించిన ఆలోచన లేదా? ఇలాంటి ఆలోచనతో ధైర్యంగా నేను ఆ ఇంటి గేటు తీసుకుని లోపలికి అడుగుపెట్టాను.

అంతదాకా నన్ను గమనించని రోడ్డు మీద పోయేవారు, నాకు అడ్డం వచ్చారు. "ఏమిటండీ, మీకేమైనా మతి పోయిందా? అక్కడకు వెడితే జరిగే ప్రమాదం మీకు తెలీదా? మేమంతా చేతకాకనే వూరుకున్నామా? ఈ ఇంటి ఓనరు గూండా! ఇక్కడ అడుగు పెడితేచాలు మరిక ఆ మనిషి మళ్ళీ కనిపించడు. మీరు చూస్తే ఆడవారు. మరో ప్రమాదం కూడా ఉంటుంది. త్వరగా వచ్చి మీ దారిన మీరు వెళ్ళండి" అన్నారు.

"ఇంతకు ముందు ఈ ఇంట్లో ఒక కుటుంబం ఉండేది. వారు నాకు కావలసినవారు. సంవత్సరం నుంచీ ఈ దేశంలో లేను. వారి గురించి తెలుసుకోవాలి..." అంటూ అబద్ధం చెప్పాను.

"సరిగ్గా సంవత్సరం క్రితమే ఈ కుటుంబం ఖాళీచేసి వెళ్లిపోయింది. మరి గూండాలు బెదిరించారో, వారి దగ్గర కొనుక్కున్నారో తెలీదు. ఓ రోజు తలుపులు

## స్పందించే మనసు

మనసు స్పందిస్తూనే ఉంటుంది
స్పందించటం దాని నైజం
సన్నివేశాన్ని బట్టి ప్రతిస్పందిస్తుంది
చినుకు పడగానే పుడమి స్పందిస్తుంది
రవి కిరణానికి పువ్వు వికసిస్తుంది
అవును, స్పర్శకు ఎన్నిభాషలో!
చిన్ని ముద్దులో ఎంతటి అనురాగమో!
కౌగిలింతలో ఎంతటి మమతావేశమో!
మాటలు వెయ్యేల
చిన్ని భావం స్పందనకు ప్రతిరూపం
కంటిచూపు
హస్తస్పర్శ
చిన్ని నవ్వు
శతకోటి భావాలను ప్రసరిస్తాయి
భావానికి తగిన భాష ఉంటే
పరిమళించిన పువ్వులా మనసును తాకుతుంది
స్పందించే మనసుంటే చాలు
భావాలు వేనవేలు.

–బి. విజయ

తెరిచి ఉంటే మేం వెళ్ళి చూశాం. ఎవరూ కనిపించ లేదు" అన్నాడు ఓ వ్యక్తి.

ఇక చేసేది లేక వెనక్కి తిరిగి వచ్చేశాను. కానీ నా కళ్ళలో ఆ కుటుంబం మెదులుతూనే ఉంది. వారు దౌర్జన్యంగా వెళ్ళగొట్టబడ్డారనీ, నిస్సహాయత ఆధారంగా రౌడీలు వారిమీద దాడిచేసి ఉంటారనీ తోచింది. తెలియని విషయాల గురించి ఎన్నెన్నో ఊహాగానాలు.

మా పక్కనున్న ఫ్లాట్ ఖాళీ అయిందని, వాచ్‌మెన్ చెప్పినప్పుడు నా ఫ్రెండ్ సుమని అడిగాను. సుమ వెంటనే వస్తానంది. తను వచ్చాక ఇద్దరమూ కలిసి వాకింగ్ చేయడం మొదలుపెట్టాం. మా వ్యక్తిగత పనులలో ఇద్దరం కలిసి తీరుబాటు అనేది లేకుండా బిజీ అయిపోయాం. నడిచే మార్గం మారింది. ఇద్దరం కలిసి ఎన్నో కబుర్లు చెప్పుకుంటూ ఎంత దూరమైనా తెలీకుండా నడిచేవాళ్ళం.

అలా ఆ ఇంటి సంగతి మర్చిపోయాను. మరో సంవత్సరం అమెరికా వెళ్ళడం, తిరిగి వచ్చాక నేను పనిచేసే కంపెనీ నుంచి వేరే కంపెనీకి మారడం వలన ఉదయమే వెళ్ళాల్సి వచ్చేది. వాకింగ్ చేసే టైమ్ లేక దుమ్మా కొట్టేశాను. బద్ధకించిన సుమ ఒంటరిగా వెళ్ళలేక అదీ మానుకుంది. మూడు సంవత్సరాలు గడిచిపోయాయి.

చాలా కాలం తర్వాత ఏదో పని పడి, ఆ ఇంటి మీదుగా వెళ్ళాల్సి వచ్చింది. ఆ ఇంటివైపు కుతూహలంగా చూశాను. ఆ ఇంటి జాగాలో ముచ్చటైన డాబా వెలిసింది. నా మనసు ఎగిరి గంతేసింది.

నేను అనుకున్నది కరెక్ట్. ఆ ఇంట్లో యువకుడు చాలా డబ్బు సంపాదించాడు. ఇంటి యజమాని ముచ్చటైన డాబా కట్టాడు. వాళ్ళ కష్టాలు తీరాయి. ఇల్లు సందడిగా మసలుతున్న మనుషులతో కళకళలాడుతోంది. బహుశా, ఆ ఇంటి అమ్మాయిలకు పెళ్ళిళ్ళు కూడా అయుంటాయి. అల్లుళ్ళు, మనవలతో... అందుకే సందడిగా ఉందన్నమాట. పేదరికం శాశ్వతం కాదు, వాళ్ళకీ మంచి రోజులు వచ్చాయి. ఇల్లు కట్టుకున్నారు" అనుకున్నాను సంతోషంగా.

ఆ తర్వాత ఆ డాబా ఇంటి మీదనే మరో రెండు అంతస్థులు ఠీవిగా రూపుదిద్దుకున్నాయి.

బహుశా అమ్మాయిలు కూడా బాగా చదువుకుని మంచి ఉద్యోగాలు చేస్తున్నారేమో. ఒకప్పుడు రేకులతో కప్పబడిన ఒకే ఒక్క గదిలో వాళ్ళు ఏం బాధలు పడ్డారో రెండో ఇంటివారికి తెలియకుండా! ఇప్పుడిక ఈ మూడంతస్థుల మేడలో ఎవరెవరు ఎక్కడున్నారో కూడా తెలియదు.

ఆ ఇంట్లో వారి గురించి ఊహలే తప్ప పరిచయాలు లేవు. అయినా ఏమిటో అటు వెళ్ళినప్పుడు వారి గురించి ఏదోరకంగా తల్చుకోవడం అలవాటయిపోయింది.

ఒకరోజు సుమతో నా ఆలోచన్లు పంచుకున్నప్పుడు ఆమె ఒక ఉపాయం చెప్పింది.

'పద ఇక ఆలస్యం ఎందుకు!' ఉత్సాహంగా అన్నాను నేను.

ఇన్నాళ్ళూ ఆ ఇంటి గురించి, ఆ కుటుంబ సభ్యుల గురించీ ఎన్నో ఊహలు అల్లుకున్న నేను ఈరోజు అసలు విషయం తెలుసుకుంటాను. అంతేకాదు వారి గురించి నా అంచనాలు ఎంతవరకూ కరెక్టో ఒక

## కొట్టి నానీలు

వదిలెయ్
గతం విషాదం భవిష్యత్ చింత!
భావించు
వర్తమానం వరప్రసాదం!

బాధ్యతని బలిచెయ్యడం
పిరికితనం!
ఆత్మవిశ్వాసమే
విజయపథం!

నేటి అక్రమార్కుల సమాజంలో
జీవించడమెలా?
అలవర్చుకో
డాల్ఫిన్స్✡ స్టైల్!

పడవ మునక
శవాలకై కొట్లాట!
దుఃఖాతిశయమా?
ఎక్స్‌గ్రేషియాకా?

ఓటే
అన్నింటికన్న గొప్పదా?
మరోటి దానికన్న గొప్పది
నోటు!

(✡ డాల్ఫిన్ దుర్మార్గమైన సొరచేపలకు దొరకదు. చిన్న చేపలకు హాని చేయదు, సహాయం చేస్తుంది)

–కొట్టి రామారావు

గుణపాఠంగానూ ఉంటుంది.

'ఎవరు కావాలండీ?' గేటు తీస్తున్న మమ్మల్ని సెక్యూరిటీ గార్డు అడిగాడు.

'మేము ఇల్లు కొనాలని చూస్తున్నాం. ఈ ఇంటి వివరాలు తెలుసుకోవచ్చా? మొత్తంగా ఒకరికే అమ్ము తారా లేక వేరుగా ఒకో అంతస్థు అమ్ముతారా? సేల్ కా, రెంట్ కా?" అడిగింది సుమ.

"కంపెనీలకు అద్దెకిస్తారు. ఏకమొత్తంగా అయినా తీసుకోవచ్చు లేదా ఒకో ఫ్లోర్‌గానూ తీసుకోవచ్చు. ఫ్యామిలీకి మాత్రం ఇవ్వరు" అన్నాడు సెక్యూరిటీ గార్డు.

"ఇంటి ఓనరు ఇక్కడే ఉంటారా? మేం కల వచ్చా?"

"ఆ విషయాలు నాకు తెలియవు. సూపర్‌వైజర్ సాబ్ ఉంటారు అడగండి" అన్నాడు సెక్యూరిటీ గార్డు దారి చూపిస్తూ.

"అబ్బా చూస్తూండగానే ఎంత బిల్డింగ్ కట్టాడో..." అనుకుంటూ సూపర్‌వైజర్ రూమ్‌కి వెళ్ళాం.

మా వైపు నిర్లక్ష్యంగా చూసి, 'మీరు రెంట్ ఇచ్చుకో లేరు. వేరేచోట చూసుకోండి" అన్నాడు సూపర్‌వైజర్.

నేను ఇన్‌కమ్ టాక్స్ ఆఫీస్‌లో పనిచేస్తున్నా. మా బ్రదర్ యు.పి.లో ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్. మా ఫ్రెండ్ కొడుకు అమెరికాలో ఉంటాడు. అతను ఇక్కడ హైదరాబాదులో కొత్త కంపెనీ స్టార్ట్ చేస్తున్నాడు. అందుకే ఇల్లు చూడాలని వచ్చాం. ఇప్పుడు చెప్పండి, ఎలాంటి వారికి ఈ ఇల్లు అద్దెకిస్తారో" అంది సుమ.

అంతే! సూపర్‌వైజర్ మొహం నల్లగా మాడి పోయింది. ఈ విషయం బయటకు కనబడనీయ కుండా...

'ఓనర్ ఫోన్ నంబరు, అడ్రస్ ఇస్తాను. కల వండి..." అన్నాడు సుమ ఆ వివరాలు నోట్ చేసుకుం టూంటే నేను మళ్ళీ ఊహాలోకంలోకి వెళ్ళిపోయాను.

ఈ సూపర్‌వైజర్ ఇచ్చిన ఫోన్ నంబర్ ఆ ఇంటి ఓనర్‌దేనన్నమాట అనుకున్నాను.

ఇద్దరం బయటికి వచ్చాక "ఎందుకు ఫోన్ నం బరు, అడ్రస్ తీసుకున్నావ్? ఊరికేనా?" అన్నాను నేను.

"ఎందుకేమిటీ మల్లాది వారి మేఘమాల నవల్లో హీరోయిన్ కోసం, హీరో వెదికినట్టే..." అంది సుమ.

నీకేమైనా మతిపోయిందా? ఇంటి ఓనర్ కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకోవాలని అనుకున్నాం. వీలుపడలేదు. ఊరుకుందాం అంతే! ఇప్పుడు ఆ అడ్రస్ వెతుక్కుంటూ వెళ్ళి 'ఊరికేనే సరదాకి! మీ ఇంటి విషయాలు తెలుసుకోవాలని వచ్చాం! అనడుగుతావా? నీకేమైనా బుద్ధి ఉందా? ఇంటికి పద...' అన్నాను.

సుమ మాట్లాడలేదు.

ఆ తర్వాత ఆ ఇంటి ప్రసక్తి మా ఇద్దరి మధ్యా రాలేదు. నా ఊహల్లో ఆ ఇంటివారు ఎంతో సుఖంగా ఉన్నారు. ఇంత పెద్ద ఇల్లు కట్టిన ఆ ఇంటి యజమాని లక్షల్లో ఇంటి అద్దె రాబడి అనుభవిస్తూండవచ్చు.

అమెరికా వెళ్ళిన యువకుడు పెద్దవాడై బాగా సంపాదించి, ఈ దేశం తిరిగి వస్తే జూబ్లీహిల్స్‌లోనో, మాదాపూర్ హైటెక్ సిటీ ఏరియాలోనో, కోట్లు ఖరీదు చేసే ఇంట్లో అంతా కలిసి ఉంటున్నారన్నమాట. ఈ విషయం విన్నవారంతా సంతోషపడతారు. ఎదుటి వారి మంచి కోరేవారికి అంతా మంచిగానే అనిపి స్తుంది.

ఆ ఇంటి యజమాని అసలుపేరు ధర్మారావు. ఆయన తండ్రి వారసత్వంగా వచ్చిన ఆ ఇంటి స్థలంలో రేకుల షెడ్ మాత్రమే వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు అయిదుగురూ పొట్ట నింపుకోడానికి మాత్రమే సరిపోయే ఉద్యోగం ఆయనది. ఉంటున్న ఆ స్థలం మీదనే బ్యాంక్ లోన్ తీసుకుని అమెరికా వెళ్ళాడు వికాస్.

పదేళ్ళు అమెరికాలో ఉండి, అక్కల పెళ్ళిళ్ళు చేయొచ్చు. ఇల్లు కట్టుకోవచ్చు. వృద్ధాప్యంలో అయినా అమ్మా, నాన్నలు సుఖపడతారు అనుకున్న వికాస్ కలలు నిలువునా మాడి మసి చేశాడు. వికాస్ ఎదుగు దలను సహించలేని తోటి ఉద్యోగస్తుడు, వికాస్‌ను పరాయి దేశంలో హత్యచేశాడు.

ఈ వార్త తెలియగానే ధర్మారావు భార్య కుప్పకూలి పోయింది. ధర్మారావు జీవించి ఉన్నా పిచ్చివాడుగా మారిపోయాడు. వికాస్ అక్కలిద్దరూ వికాస్ తీసుకున్న లోన్ తీర్చేయడానికి స్థలాన్ని అమ్మి హైదరాబాద్ వదిలి వెళ్ళిపోయారు. ఆ స్థలాన్ని కొన్న వ్యక్తి ఎవరో ఇప్పుడు ఈ మూడంతస్థుల భవంతి కట్టాడు.

పట్టు వదలని సుమ, ఆ ఇంటి ఓనర్ని కలుసుకుని ఈ వివరాలను తెలుసుకుంది. కానీ, రేఖకి మాత్రం ఈ విషయాన్ని చెప్పదల్చుకోలేదు.

రేఖ ఊహల్లో ఆ ఇంటివారు అష్టైశ్వర్యాలతో తుల తూగుతూ సుఖశాంతులతో చిరస్థాయిగా నిలిచిపోవా లనీ భావించి, ఈ నిజం నాలోనే సమాధి కానీ... అనుకుంది సుమ. ■